# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 9 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేటి నుంచి అసెంబ్లీ

హైదరాబాద్, డిసెంబర్ 8: శీతాకాల అసెంబ్లీ సమావేశాల కు రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నా యి. సోమవారం నుంచి ప్రారంభమ య్యే శాసనసభ, శాసన మండలి సమావేశాలు వాడివేడిగా జరగనున్నాయి. అందుకు అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, ఎం ఐఎం, సీపీఐ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు భావిస్తుండగా, ప్రతిపక్షాలు చేసే విమర్శలు, ఆరోపణలు, ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇచ్చేందుకు కాంగ్రెస్ సమాయత్తం అవుతున్నది. అసెంబ్లీలో వ్యవహరించే అంశాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులకు ఆదివారం దిశానిర్దేశం చేశారు.

# ప్రజాప్రభుత్వం రికార్డు పాలన

### ప్రజాస్వామ్యం, స్వేచ్ఛను పునరుద్ధరించాం
### నాపై తెలంగాణ ప్రజలకున్న నమ్మకానికి కృతజ్ఞులు
### 'ఎక్స్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశం

**హైదరాబాద్, డిసెంబర్ 8:** ప్రజాప్రభుత్వం తొలి ఏడాది రికార్డు పాలన సాగించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాలను సీఎం 'ఎక్స్'లో ఆదివారం పోస్టు చేశారు. రైతు రుణమాఫీ, సన్నాలకు బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో ప్రజాప్రభుత్వం రికార్డు సృష్టించిందని తెలిపారు. మహిళా సంక్షేమ పథకాలైన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, కులగణన, పర్యావరణ కేంద్రీకృతమైన పట్టణాభివృద్ధి విధానాల అమలును ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకుంటున్నాయని వెల్లడించారు. రైతు సంక్షేమానికి 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల వరకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలోని పేదలకు 4.50 లక్షల ఇళ్లు నిర్మించబోతున్నామని, ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల నిర్మాణం, డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు చేపట్టామని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి, హైదరాబాద్ ప్రగతి, మెట్రో రెండోదశ విస్తరణ, ఆర్ఆర్ఆర్ సహా కీలక రోడ్ల నిర్మాణం, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్లుతోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలను పునరుద్ధరణ చేశామని, ప్రజాపాలన లో 'డిసెంబర్ 9న' సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నామని తెలిపారు.

# నేత్రపర్వంగా అయ్యప్ప మహా పడిపూజ

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో.. కేశవ మెమోరియల్ కళాశాలలో అయ్యప్ప పూజ
### పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప స్వాములు.. హాజరైన విజయక్రాంతి దినపత్రిక ఎండీ విజయరాజం

**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 8:** కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో హైదరాబాద్ నారాయణగూడ కేశవ మెమోరియల్ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం నేత్రంపర్వంగా సాగింది. కిషన్‌రెడ్డి దంపతులు వరు సగా 24 ఏళ్లుగా పడిపూజ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నగరం నలుమూలల నుంచి మాలధారణతో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పూజారి ఆత్రేయ సారథ్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి అభిషేకం, మంత్రోచ్ఛరణలతో పూజా ప్రాంగ ణం అయ్యప్ప శరణుహెషతో మార్మోగింది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతు లతోపాటు ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, డీకే అరుణ, విజయక్రాంతి దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ చిలప్పగారి విజయరాజం, మాజీ ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, దణ్‌పాల్ సూర్యనారాయణ, రాకేశ్‌రెడ్డితోపాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ.. హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో శాస్త్ర ప్రకారం నిర్వహించే ఈ పూజలు, అర్చనలు హైందవ సంప్రదాయానికి ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. అయ్యప్ప దీక్ష మత సామరస్యానికి ప్రతీక అని, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని పేర్కొన్నారు.

# మళ్లీ వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ

### పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
### అసెంబ్లీ సమావేశాల్లో కొత్త ఆర్వోఆర్ చట్టం
### పదేళ్ల బాధల నుంచి ప్రజలకు విముక్తి
### తుగ్లక్ పాలన చేసింది కేసీఆరే
### హరీశ్‌రావు.. మాకు చార్జ్‌షీట్ కాదు ప్రజలు మీకే డిశ్చార్జ్‌షీట్ ఇచ్చేశారు: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, డిసెంబర్ 8:** గ్రామాల్లో రెవెన్యూ సేవల కోసం వీఆర్ఏ, వీఆర్వో, సర్వేయర్ల వ్యవస్థను సంక్రాంతిలోపు పునరుద్ధరిస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టంచేశారు. గత ప్రభుత్వం తొందరపాటు నిర్ణయా లతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, సామాన్యులకు రెవె న్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సచివాలయంలో మంత్రి ఆదివారం మీడియాతో మాట్లాడారు. సోమవారం నుంచి జరిగే అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని ఆమోదింపజేసి, ధరణిని ప్రక్షాళన చేయబోతున్నామని స్పష్టంచేశారు. ఉద్యోగులు, మేధావులు, రైతులు, ప్రజా ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి, ఆర్వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. ధరణిలోని 11 నుంచి 13 మ్యాడ్యుల్స్‌ను మార్పులు చేయనున్నట్టు తెలిపారు. ఈ చట్టాన్ని సోమవారం నుంచి జరిగే అసెం బ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తామని వివరించారు. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని చెప్పారు.

#### ధరణి పోర్టల్ ప్రక్షాళన

ఏడాది పాలనలో రెవెన్యూ శాఖకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పలు నిర్ణయాలు తీసుకొని రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు స్పష్టంచేశారు. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకొచ్చినట్టు తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన టెర్రాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను తప్పించి, కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్వదేశీ సంస్థ ఎన్ఐసీకి అప్పగించినట్టు తెలిపారు.

# ఇక నిలదీయడమే!

### ప్రభుత్వం మారితే విగ్రహాలు మార్చడం సరికాదు
### ఏడాది గడువిచ్చినం.. ఇక ఎండగడదాం
### ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీద్దాం
### అన్ని రంగాల్లోనూ రేవంత్ సర్కార్ విఫలం
### బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు
### సభలో వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం

హైదరాబాద్/సిద్దిపేట, డిసెంబర్ 8 (విజయక్రాంతి): ప్రభుత్వం మారితే తెలంగాణ తల్లి విగ్రహాల రూపురేఖలు మార్చడం మూరత్వమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఏడాది పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్‌కు తగినంత సమయం ఇచ్చామని, సర్కారు చేతకానితనం వల్ల రాష్ట్రం అస్తవ్యస్తంగా మరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది గడిచిన తర్వాత కూడా బీఆర్ఎస్ మాట్లాడకుంటే మంచిది కాదని, ప్రజలు కూడా క్షమించరని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించినోళ్లపై ప్రభుత్వం పగబడుతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు తిరగబడుతున్న నేపథ్యంలో, తెలంగాణను తెచ్చి పదేండ్లు ప్రగతి పథాన నిలిపిన పార్టీగా, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ అసెంబ్లీని వేదికగా చేసుకుని ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఉభయ సభల్లో పార్టీ సభ్యులు అనుసరించాల్సిన వ్యూహంపై అధినేత కేసీఆర్ చర్చించా రు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి, మోసపూరిత వైఖరిని నిలదీయాలని సూచించారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా గొంతువిప్పాలని, లగచర్లలో ఫార్మా ఫ్యాక్టరీ పేరుతో తమ భూములు గుంజుకుంటున్నారని రోడ్లమీదికి వచ్చిన గిరిజనుల మీద ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తున్నదని, ఈ అంశంపై ప్రభుత్వ తీరును ఎండగట్టాలని స్పష్టంచేశారు. మూసీ సుందరీకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల నివాసాలను కూలగొడుతున్నదని, ఇది ఎంత మాత్రం క్షమించరానిదని చెప్పారు. హైడ్రా, మూసీ ముసుగులో పేదల ఆవాసాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. ఫిబ్రవరిలో కమిటీల ఏర్పాటు తర్వాత భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలపై ఎండగడ దామని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు కాళేశ్వరం నమ్మి ఓట్లేసిన నిరుపేదలు, రైతులు, గిరిజనులు, దళితులను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని కేసీఆర్ ధ్వజమెత్తారు. అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు కాళేశ్వరం అంశాన్ని ముందుకు తెచ్చిం దని విమర్శించారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న కాళేశ్వరం జలాలను ఎందుకు ఎత్తిపోస్తలేరని ప్రశ్నించారు. తమ హయాం లో దేశంలోనే అత్యంత ఎక్కువ జీతాలు తీసుకున్న ఉద్యోగులుగా తెలంగాణ ఉద్యోగులు నిలిచిపోయారన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి డీఏల విషయంలో మొం డి చేయి చూపిందన్నారు. రాష్ట్రంలోని గురుకుల విద్య రోజురోజుకూ దిగజారుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. తినే తిండిని కూడా సరిగ్గా వండి పెట్టని దుస్థితి ఏర్పడిందన్నారు. పిల్లలకు విషాహారం పెట్టడం వల్ల పిల్లలు చనిపోతున్నారని మండిపడ్డారు. గురుకులాల్లో సమస్యలను తెలుసుకునేందుకు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు మరో నలుగురు సభ్యులతో కమిటీ వేసినట్లు కేసీఆర్ చెప్పారు. గురుకులాలనే సక్రమంగా నడపలేని , పిల్లలకు చదువును అందించడం చేతగాని ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.

#### తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చారిత్రక సందర్భం

తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ అస్థిత్వం, ప్రజల ఆకాంక్షల గురించి ఏ మాత్రం సోయిలేని రేవంత్‌రెడ్డి రాజకీయ స్వార్థంతో, కేసీఆ ర్ మీద కక్షతో మూర?పుతనంతో విగ్రహాన్ని మారుస్తున్నారన్నారు. ఇటువంటి పిచ్చిపనులకు పూనుకోవడం శోచనీయమన్నారు. తెలంగాణ తల్లిని ఒక చారిత్రక సందర్భంలో ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ తల్లి భావన కేసీఆర్‌ది కాదని, యావత్ తెలంగా ణ సమాజానిదని చెప్పారు. 70 ఏండ్ల క్రిత మే దాశరథి, రావెల్ల వెంకట్రామారావు వంటి తెలంగాణ కవులు తెలంగాణ తల్లి గురించి కీర్తించారని చెప్పుకొచ్చారు. చారిత్ర క నేపథ్యం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం గురించిన కనీస అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ సీఎం పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాగా, తనను విగ్రహావిష్కరణకు ఆవిష్కరించడంపై కూడా కేసీఆర్ స్పందించారు. 'నన్ను ఆహ్వానించడం వెనక కోణం ఏదున్నా.. వారి ఉద్దే శ్యం ఏదైనా.. మన ఇంటికి అతిథులు వస్తే మర్యాదచేస్తం గౌరవిస్తం. అదే పద్ధతిలో వచ్చిన మంత్రిని వారి వెంట వచ్చిన వారికి భోజనం పెట్టి సాదరంగా గౌరవించి పంపి నం. ఇది తెలంగాణ సంప్రదాయం' అని కేసీఆర్ వివరించారు.

#### అస్తవ్యస్తంగా వ్యవసాయ రంగం

తన ఆనవాల్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రారంభించారని, అది తన ఆనవాలు అని తెల్వదా అని కేసీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగం, రైతు సంక్షేమంపై కేసీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. రైతుబంధును పెంచుతాం అని రైతు లకు ఆశలు పెట్టి ఉన్న దాన్ని ఎగ్గొడుతున్న ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ప్రశ్నించాలని సూచించారు. ఇలా ప్రతి అంశంపై అటు అసెంబ్లీలో ఇటు మండలిలో గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్ నిత్యం పార్టీ శ్రేణులతో సమస్యలతో వచ్చే ప్రజలతో జనతా గ్యారేజీలా మారిందనే వార్తలను కేసీఆర్ ప్రస్తావించి నాయకులను అభినందించారు. సమస్యల మీద మరింత లోతుగా అధ్యయనం చేసి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రగతి పాలనను గుర్తుచూ స్తూ కాంగ్రెస్ అస్తవ్యస్త పాలనను నిలదీయాలని స్పష్టంచేశారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూ టి చైర్మన్ బండా ప్రకాశ్, బీఆర్ఎస్ పక్షనేత మధుసూధనాచారి, ముఖ్యనేతలు హరీశ్‌రా వు, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌యాదవ్, పద్మారావుగౌడ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు కవిత, వాణీదేవి, సత్యవతిరాథోడ్, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలనతో ప్రజలు ఆనందం...

జూబ్లీహిల్స్ డిసెంబర్ 8( వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యామంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి, గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం 1 సం.ఎఎ విజయవంతంగా పుర్తి చేసుకున్న సందర్భంగ మరియు ప్రజపాలనలో భాగంగా మహిళలకు ఉచితంగ ఆర్టీసీ బస్ ప్రణయం అందిస్తునందున సందర్భంగా ఆదివారం రోజు మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసి ఉద్దీన్ బొరబండ బస్టాప్ వద్ద నుండి స్తానిక మహిళలతో కలిసి ప్రయాణం చెయ్యడం జరిగింది. మహిళ ప్రయాణికులు ఎంతో అనందం వ్యక్తం చేశారు, మరియు సీఎం రెవంత్ ను దన్యవాదాలు తెలపడం జరిగింది.అనంతరం వికలాంగులకు (కె.మురళి, వినయక రావు నగర్) వీల్ చైరు పంపిణి చెయడం జరిగింది.

## మోసగాడ్ని పట్టించిన జీ-మెయిల్

### కోర్టు శిక్ష విధిస్తుందని పారిపోయిన నిందితుడు

### మూడేళ్ల తర్వాత పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

హైదరాబాద్ రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: అతడో మోసగాడు. పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపారు. అనంతరం న్యాయస్థానంలో కేసు విచారణకు వచ్చింది. తనకు జైలుశిక్ష తప్పదని భావించిన అతడు పారిపోయాడు. చిరునామా మార్చి పోలీసులను ఏమార్చాడు. మూడేళ్ల తరువాత ఒకే ఒక్క ఆధారంతో ఉత్తరమండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. సేకరించిన సమాచారం ప్రకారం వివరాలిలా.. యూసుఫ్‌గూడ రహ్మత్‌నగర్‌కు చెందిన కె.ఎన్.రంజిత్‌రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసేవాడు. తక్కువ సమయంలో డబ్బు సంపాదించేందుకు అడ్డదారి ఎంచుకున్నాడు. 2016లో నకిలీ ఓటరు గుర్తింపు, పాన్‌కార్డులను తయారు చేసి సికింద్రాబాద్ రాణిగంజ్‌లోని బ్యాంకునుంచి రూ.50లక్షల రుణం తీసుకున్నాడు. అక్కడ తేలికగా రుణం రావడంతో వివిధ రకాల పేర్లు, నకిలీ గుర్తింపుకార్డులతో మరికొన్ని బ్యాంకుల నుంచి భారీఎత్తున రుణాలు పొందాడు. మాయగాడిపై పక్కా సమాచారం అందుకున్న పశ్చిమమండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు 2016 జులై 30న అదుపులోకి తీసుకొని విచారించగా ఇతడి మోసాలు బయటపడ్డాయి. దీనిపై మహంకాళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2021లో కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా శిక్ష తప్పదని భావించిన రంజిత్‌రెడ్డి కోర్టు ఆవరణలోని బాత్రూంకు వెళ్లి మాయమయ్యాడు. అప్పటి నుంచి ఇతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**సిమ్‌లు.. చిరునామా మార్చి**

పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు రూపం మాత్రమే కాదు.. చిరునామా మార్చాడు. ఒకేచోట ఎక్కువకాలం ఉండకుండా తరచూ ప్రాంతాలు మార్చుతూ వచ్చాడు. తనతోపాటు కుటుంబసభ్యులు ఉపయోగించే ఫోన్లు, సిమ్‌కార్డులను పూర్తిగా మార్చేశాడు. బంధువులు, స్నేహితులు ఏ ఒక్కరికీ అందుబాటులో ఉండకుండా పోలీసుల నుంచి తప్పించుకున్నాననే ధీమాగా ఉన్నాడు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర, ఉత్తరమండలం ఇన్‌స్పెక్టర్ సైదులు బృందం సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. నిందితుడు ఉపయోగించిన ఫోన్‌నంబర్ల ఆధారంగా ప్రయత్నించారు. అతడి జీ-మెయిల్‌ను ట్రాక్ చేసినపుడు ఒక ఫోన్ నంబర్‌తో తరచూ మాట్లాడుతున్నట్టు నిర్ధారించారు. దాని ఆధారంగా కూపీ లాగితే నిందితుడి ఆచూకీ లభించింది. శనివారం రంజిత్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని మహంకాళి పోలీసులకు అప్పగించారు.

## మలక్‌పేట మెట్రో స్టేషన్ కింద బైకుల దహనం కేసులో నిందితుడి అరెస్ట్

చాదర్‌ఘాట్: మలక్‌పేట మెట్రో స్టేషన్ కింద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలకు దహనం చేసిన కేసులో నిందితుడిని చాదర్‌ఘాట్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాజు కథనం ప్రకారం.. మలక్‌పేట మెట్రో స్టేషన్ కింద పార్క్ చేసిన ఐదు ద్విచక్రవాహనాలు రెండు రోజుల కిందట కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి, సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. చంచల్‌గూడ ప్రాంతానికి చెందిన జకీర్ అలియాస్ ఫాంటా (35)ను నిందితుడిగా గుర్తించారు. ఆదివారం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గతంలో పలు వాహనాలను దహనం చేసిన కేసుల్లో జకీర్ నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## సైబర్ నేరాల సొత్తు రికవరీలో తెలంగాణ టాప్

రాయదుర్గం: సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయే సొత్తును రికవరీ చేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని డీజీపీ (సీఐడీ) శిఖా గోయల్ అన్నారు. టెడ్ ఎక్స్ 10వ వార్షిక సదస్సు మాదాపూర్ శిల్ప కళావేదికలో ఆదివారం నిర్వహించారు. ఆమె ప్రసంగిస్తూ ఈ ఏడాది సైబర్ నేరగాళ్లు ప్రజల నుంచి దోచుకున్న రూ.140 కోట్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించామని తెలిపారు. రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, చరిత్రకారుడు డా.ఈ.శివనాగిరెడ్డి, ప్రపంచ యాత్రికుడు రవి ప్రభు, హుస్సేన్ సాగర్‌లో అనేక మందిని రక్షించిన ట్యాంక్ బండ్ శివ, సినీ దర్శకుడు నాగ్ అశ్విన్, వైమానిక, అంతరిక్ష శాస్త్రవేత్త డా.ప్రహ్లాద రామారావు, ఐటీ నిపుణుడు రమేశ్ లోగనాథన్, ఎన్‌డీటీవీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమాసుధీర్, చెఫ్ సంజయ్ తుమ్మల, హాస్య కళాకారులు అజీజ్ నాసర్, మస్త్ అలీ, నారిమన్ ఆర్గనైనేషన్ సీఈఓ మయూర్ పట్నాల, సఫా ఇండియా సంస్థ వ్యవస్థాపకురాలు రుబినా నఫీస్ ఫాతిమా, మాక్స్‌పే సహ వ్యవస్థాపకురాలు కవిత పాలంచ పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

### కూకట్ పల్లి పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 8(వాయిస్ టుడే) కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గ ఫతేనగర్ డివిజన్ లో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన విజయోత్సవ కేకును నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ మేరకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్... రమేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా కంటక పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని పేర్కొన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, కుక్కల రమేష్, బాకీ, రాజు, కిట్టు, లక్ష్మయ్య ,అయాజ్, శేఖర్, మద్దూరి రాము, హరి ప్రసాద్ ,శివ చౌదరి, రమణ, వాసు, జహంగీర్, నవాబ్, రాజ్ పటేల్, జ్యోతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకలు

### కాలనీ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి , డిసెంబర్ 8(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 12 సెంటర్ రోడ్డులో శనివారం రాత్రి జరిగిన మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకల్లో చర్చి ఫాదర్ మరియు ఇతరుల ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శాంతికి మారుపేరే క్రిస్మస్ వేడుకలన్నారు. ఈ విధంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర నాయకులను క్రిస్మస్ వేడుకల నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్స్ అలిగశన్,సోలమన్, జైపాల్ రెడ్డి, తెట్టేబావి ఆనంద్, కృపాల్ రెడ్డి, ప్రమోద్, గడ్డం సునీల్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, అహెూలియా, మాయ బాల నరసయ్య, దాకురి అక్కిరెడ్డీ, అశోక్, కమతం లత, కృష్ణా రెడ్డి, ఇప్రహీద్, రవి మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్ల ప్యాకేజీతో అమెజాన్‌లో యువకుడికి కొలువు

బొంరాస్‌పేట: వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖురేషీకి అరుదైన అవకాశం దక్కింది. ప్రఖ్యాత ఐటీ కంపెనీ అమెజాన్‌లో రూ.2 కోట్ల వార్షిక వేతనంతో అప్లైడ్ సైంటిస్ట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. విధుల్లో సోమవారం చేరనున్నారు. 2019లో ఐఐటీ పట్నా నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేసిన ఆయన మూడో సంవత్సరంలో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషిన్ లెర్నింగ్ కోవిదుడు గేల్ డయాస్ వద్ద 3 నెలలు ఇంటర్న్‌షిప్ చేశారు. అనంతరం బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో రెండేళ్లు పనిచేశారు. 2023లో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ నుంచి ఏఐ, మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పట్టా పొందారు. యువకుడి తండ్రి యాసిన్ ఖురేషీ ప్రస్తుతం ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా పని చేస్తున్నారు.

## 5 బిల్లులు.. 2నివేదికలు

### అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

### నేటి నుంచి సమావేశాలు

### తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయనున్న సీఎం

హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. తొలిరోజు 5 బిల్లులు.. 2 నివేదికలను సభలో ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు బిల్లు (సవరణ), తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ), హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (సవరణ), తెలంగాణ వస్తువులు, సేవల పన్ను (సవరణ), తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లులు, 2022-23 సంవత్సరానికి గాను విద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్ 9వ వార్షిక నివేదిక, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 7వ వార్షిక నివేదికను సభ ముందు ఉంచనున్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు, డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రకటన తదితర అంశాలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేస్తారు. ఈ అంశంపై స్వల్ప చర్చ చేపట్టే అవకాశాలున్నాయి. తర్వాత పలు సంతాప తీర్మానాలు ప్రవేశపెడతారు. అనంతరం సభ వాయిదా పడే అవకాశాలున్నాయి. ఈ సమావేశాల్లోనే రైతు భరోసా విధివిధానాలపై చర్చించనున్నారు. రైతు భరోసాపై మంత్రిమండలి ఉపసంఘం పలు జిల్లాల్లో పర్యటించి.. రైతులు, రైతు సంఘాలు, కూలీలు తదితర వర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించింది. వాటిని క్రోడీకరించి.. నివేదిక అందజేసింది. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి.. అన్ని పార్టీల ఎమ్మెల్యేల నుంచి సూచనలను ప్రభుత్వం స్వీకరించనుంది. తొలిరోజు సోమవారం సభ ముగిసిన అనంతరం అసెంబ్లీ సమావేశాలకు కొంత విరామం ఇచ్చే అవకాశాలున్నాయి. ఈ దఫా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎక్కువ మంది ఉండడంతో వారికి శిక్షణ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. 2-3 రోజుల శిక్షణ అనంతరం తిరిగి సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ అంశంపై బీఏసీలో చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకోనున్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఎంతో అవసరం

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లిబీ డిసెంబర్ 8(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని గంగారాంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుల్ తైక్వాడో అకాడమీని సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆదివారం ముకుల్ తైక్వాడో అకాడమీని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని, ఆత్మ రక్షణ కోసం కరాటే కుంగ్ ఫూ, తైక్వాడో విద్యలు ఎంతగానో దోహద పడుతాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అదేవిధంగా చిన్నారులలో దాగిన నైపుణ్యాన్ని గుర్తించి ఆదే విదంగా ప్రోత్సహించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, పేదరికం అనేది విజయాలకు అడ్డంకి కాదని నిరూపించారని, క్రీడాకారులను అభినదించారు. విద్యార్థులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యాని వెలికి తీసి వారి విజయాలకు కారణమైన కోచ్ ను ప్రత్యేకంగా అభినందించారు. అత్యుత్తమ శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని పథకాలు సాధించేలా కృషి చేయాలని గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, మోహన్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, కంది జ్ఞానేశ్వర్, భగత్, రాజు, పారునంది శ్రీకాంత్, నరేందర్ బల్లా , శ్రవణ్, రవీందర్, వీరేందర్ , మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జి.వెన్నెలకు వినతి

హైదరాబాద్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జి.వెన్నెల గారిని మాదాపూర్ లోని ఆమె కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం – 2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.వెన్నెల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎంపీఆర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో ఎంపీఆర్ పాల్గొన్నారు.ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ మేఘన అపార్ట్ మెంట్స్ లో గడ్డం శేఖర్ రెడ్డి అద్వర్యం లో లక్ష్మారెడ్డి కాలనీ లో మేకల తరుణ్ రెడ్డి ,పృథ్వీ రెడ్డి అద్వర్యం లో నిర్వహించిన మహాపడి పూజకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు.

## ఘనంగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 08 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధి విహారిక కాలనీలో ఆదివారం శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం సుంకర చేతన్ స్వామి, జ్ఞాన్ హర్ష స్వామి ఆధ్వర్యంలో కృష్ణారావు గురుస్వామి బృందం ఘనంగా నిర్వహించారు,ముఖ్య అతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, అశోక్ మరియు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదింటి పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మి

### బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్..!

### పాల్గొన్న తహసిల్దార్ హసీనా, కార్పొరేటర్లు.

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 08 బోడుప్పల్ : బుధవారం మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల వారిగా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్ధి దారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని లబ్ధిదారులకు ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సి పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి చెక్కులను అందించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, భూక్యా సుమన్, బింగి జంగయ్య యాదవ్, కోఆప్షన్ మెంబెర్ రంగా బ్రాహ్మణ్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు పరిధిలో గల కృషి డిఫెన్స్ కాలనీలో నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

### ప్రెసిడెంట్ గా అమరేందర్, జనరల్ సెక్రెటరీగా జనార్దన్ రావు, ట్రెజరర్‌గా జోషి కుమార్ బాధ్యతలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, %వీణ=% ఫౌండేషన్ కో–ఫౌండర్ పృథ్వీరాజ్, ప్యాక్స్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి , కాలనీ మాజీ ప్రెసిడెంట్ మాణిక్ రెడ్డి గారు, పాలకవర్గం సభ్యులు శ్రీరాములు, బల్వంత, నారాయణ, అమరేందర్ రెడ్డి గారు, కాలనీ పెద్దలు, సభ్యులు అందరు పాల్గొన్నారు. నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఎస్ అమరేందర్ బాధ్యతలు స్వీకరిస్తూ కాలనీలోని అన్ని సమస్యలు అందరి సహకారంతో పరిష్కరిస్తామని కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. అలాగే కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మెమోరండం అందజేయడం జరిగింది.

## ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ విత్ మాధవ్బాగ్ టు ట్రీట్ డయాబెటిస్

### అండ్ కార్డియాక్ డిజార్డర్స్" పై వైద్య సదస్సు విజయవంతంగా నిర్వహణ

నిరంతర వైద్య విద్యలో భాగంగా ఈరోజు మాధవ్‌బాగ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం విజయం సాధించింది.

ఈ సదస్సు "ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ విత్ మాధవ్బాగ్ టు ట్రీట్ డయాబెటిస్ అండ్ కార్డియాక్ డిజార్డర్స్" అనే అంశంపై ద ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్, రెడ్ హిల్స్ నందు ఈరోజు సాయంత్రం జరిగింది.

**సదస్సులో ముఖ్యాంశాలు:** డాక్టర్ గురుదత్త ఆనంద్ ఆమీన్ , మాధవ్‌బాగ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, భారతదేశంలో ఉన్నటువంటి మధుమేహ వ్యాధుల ప్రాబల్యం, ఆయుర్వేద ఔషధాలు, పంచకర్మ, మరియు సైన్సు ఆధారంగా రూపొందించిన మాధవ్‌బాగ్ ప్రోటోకాల్స్ ద్వారా మధుమేహాన్ని ఎలా నియంత్రించవచ్చో వివరించారు. మధుమేహం, గుండె జబ్బుల నుంచి ఉపశమనం పొందిన రోగుల బ్లడ్ టెస్ట్ రిపోర్ట్స్ మరియు టెస్టిమోనియల్స్ ఆధారంగా సైన్టిఫిక్ ఎవిడెన్స్‌ను అందించారు.

## ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

### అధ్యక్షుడుగా దుర్గపు క్రిష్ణ గౌడ్

సికింద్రాబాద్/మేడిపల్లి, డిసెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం చెంగిచేర్ల నూతన అధ్యక్షుడిగా దుర్గపు క్రిష్ణ గౌడ్, బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం రోజు గౌడ సంఘం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మొదట గా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం అధ్యక్షుడిగా దుర్గపు క్రిష్ణ గౌడ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తన సహచర కమిటీ ఉపాధ్యక్షులు లోడే బాలరాజు గౌడ్ ,జనరల్ సెక్రెటరీ బొడిగే మల్లేష్ గౌడ్,కోశాధికారిగా పుదారి రాజు గౌడ్, కమిటీ సభ్యుల అందరితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.... తన పై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడతా మని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తి పర్యటన

సికింద్రాబాద్/ఉప్పల్, డిసెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ నాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నాచారం బాబా నగర్ బస్తీ లో పర్యటించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సమగ్రంగా తెలుసుకోవడం, వారి అవసరాలను అర్థం చేసుకోవడం లక్ష్యంగా ముందుకు సాగారు.బస్తీ ప్రజల సమస్యల పరిష్కారంపై హామీ, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, రహదారి సమస్యలు, విద్యుత్ సంబంధిత లోపాలు, పర్యావరణ శుభ్రతపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. సంబంధిత అధికారులతో చర్చించి వీటికి త్వరగా పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజాపాలన కార్యక్రమం ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను మరింత బలంగా చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.కృష్ణా రెడ్డి(నాచారం మహంకాళి ఆలయ చైర్మన్), బండారి రఘు, శ్రీనివాస్ రెడ్డి,ఏ.క్యూ. ఖాన్, క్రాంతి,రాకేష్, షాహిద్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, జాఫర్ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, వి. శ్రీమంత్ గౌడ్,శ్రావణ్ గౌడ్, ఇమ్రాన్, బాలు యాదవి, చందు నాయక్, శంకర్ గౌడ్ చందు, భరతమ్మ,రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వసతి నివాసులతో కలిసిన కార్పొరేటర్ సిఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ డిసెంబర్ 8 (వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు .ఎనుముల రెవంత్ రెడ్డి, గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం 1 సం.ఎఎ విజయవంతంగా పుర్తి చేసుకున్న సందర్భంగ రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ఎస్ పి ఆర్ హిల్స్ లో ఉన్న గిరిజన బాలుర వసతి గృహ నివాసులకు సందర్శించారు. వసతి గృహము లో ఉన్న విద్యార్థులతో హాస్టల్ ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.. హాస్టల్ వార్డెన్ గారితో కలిసి కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి వంట సామాగ్రిలను పరిశీలించారు.నాణ్యమైన ఆహారం అందించాలని హాస్టల్ వార్డెన్ గారిని కార్పొరేటర్ సూచించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు..ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వినోద్ జోసి మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం...

జూబ్లీహిల్స్ డిసెంబర్ 8 (వాయిస్ టుడే ) బొరబండ లొని సాయి బాబా నగర్ నివాసి శనివారం రోజున ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాస్ గౌడ్ మృతి కి కారకులైన దోషులకు కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కి వ్యతిరేకంగా వారి దిష్టిబొమ్మ దహనం చేసిన బొరబండ గౌడ సంగం సభ్యులు, ఈ కార్యక్రమం బొరబండ బస్ స్టాండులో జరిగింది. ఇందులొ బండారి ఆశోక్, బాలరాజ్ గౌడ్, బస్తి అధ్యక్షులు అనంద్, గౌడ నరసింహ, గోగుళ్ల వెంకటేశ్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## భువనగిరిలో యువజన కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ...

### యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా మంగ ప్రవీణ్ ఘనవిజయం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అయిన యువజన కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా మంగ ప్రవీణ్ అత్యధిక మెజారిటీతో గెలవడంతో జిల్లా కేంద్రంలో ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద నుండి జ్యోతిరావు పూలే విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంగ ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేకూరేలా యోజన కాంగ్రెస్ తమ వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ తమ సత్తాను చూపుతుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన ఎండి అవేస్ చిస్తీ ని ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ

చందు, అసెంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బట్టు సందీప్, భువనగిరి మండల అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, ఎండి. అసద్, బన్నీ, ఉదయ్, కరుణాకర్, శేఖర్, జలీల్, ఫిరోజ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలను విడుదల చేయాల్సి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

తొర్రూరు, డిసెంబరు 8(వాయిస్ టుడే): తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్య నిర్వాహక వర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జిగా విచ్చేసిన వివిఆర్ చార్యులు మాట్లాడుతూ పెండింగ్ డిఏలను, పి ఆర్ సి ని ప్రకటించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, 317 జీవో బాధితులను స్థానికత ఆధారంగా చేసుకుని వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్లే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ , మహిళా అధ్యక్షురాలు భోగ నవత, ఉపాధ్యక్షులు రాగి సోమ నరసయ్య చారి, దంతాలపల్లి మండల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షులు మేరుగు రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

### - తొర్రూరు ఎస్సై ఉపేందర్

తొర్రూరు, డిసెంబరు 8 (వాయిస్ టుడే): క్రికెట్ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ అన్నారు.క్రిస్మస్ వేడుకల సందర్భంగా మండలంలోని హరిపిరాల గ్రామంలో గత 14 సంవత్సరాలుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఆదివారం ఎస్సై ఉపేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు. క్రికెట్ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడలు నిర్వహించుకుంటున్నామని, ఈనెల 8న ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఈనెల 25న ముగిస్తుందన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 30,016, ద్వితీయ బహుమతిగా రూ.20, 016, తృతీయ బహుమతిగా రూ.10, 016, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా రూ.5016, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు రూ.3016, బెస్ట్ వికెట్ కీపర్ కు రూ.2516, బెస్ట్ బౌలర్ కు రూ.516 బహుమతులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇందూరి మధును సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ : రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన ఇందూరి మధు ను వికలాంగుడు ఓదెల నరేష్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గొప్ప మనసుతో ప్రేమాభిమానంతో శాలువా తో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందూరి మధు రానున్న రోజుల్లో ఇంకా మరెన్నో పదవులు పొందలని వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వికలాంగుడు ఓదెల నరేష్ తెలిపారు.

## బ్లడ్ సోల్జర్ అవార్డు అందుకున్న బొడ్డు బాబురావు

నేలకొండపల్లి డిసెంబర్ 08 వాయిస్ టుడే : 52 సార్లు రక్తదానం చేసినందుకుగాను మనం స్వచ్ఛంద సంస్థ నార్కట్ పల్లి వారిచే బ్లడ్ సోల్జర్ అవార్డును అందుకున్నట్లుగా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు తెలిపారు.మనం స్వచ్ఛంద సంస్థను ప్రారంభించి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నార్కెట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిబిరం లో పాల్గొన్నందుకు ఈ అవార్డును ఎం.ఎన్.జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ వైద్యశాల కు చెందిన వైద్యురాలు డాక్టర్ అరుణ మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజుల చేతుల మీదుగా ఆదివారం నార్కట్ పల్లి లో అందుకున్నానని వివరించారు. 52 సార్లు రక్తదానం చేయటం వలన కొద్ది మంది ప్రాణాలనైనా తాను కాపాడగలిగి ఉంటానని ఈ అవార్డు రావటం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎన్. జె. కాన్సర్ హాస్పిటల్ , హైదరాబాద్ సిబ్బంది సుహాసిని నర్సింగ్ ఆఫీసర్, కౌన్సిలర్ నగేష్, టెక్నీషియన్స్ సతీష్, రవి, ఎఫ్ ఎన్ ఒ అమీదా పాల్గొన్నారు.

# నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే: కడియం

**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిది**

**745కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చా**

**పదవులను అడ్డం పెట్టుకొని ప్రజా ధనాన్ని దోచుకున్నారు**

**అందుబాటులో ఉంటా..**

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..**

వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్: నాకున్న ఏకైక ఎజెండా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం మడికొండలోని సత్య సాయి కాన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎల్లప్పుడూఆశీర్వదించి అక్కున చేర్చుకుంటున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంత చెసిన, ఎం చేసిన తక్కువేనని తెలిపారు. ఈ గడిచిన సంవత్సర కాలంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు.

ఈ ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు 45కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మాణం, నియోజకవర్గ కేంద్రం రెవిన్యూ డివిజన్ గా అప్ గ్రేడ్ అయినప్పటికీ చాలా కార్యాలయాలకు స్వంత భవనాలు లేవని అందుకోసం 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, నియోజకవర్గ రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించడానికి 148కోట్లతో ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం, నియోజకవర్గ కేంద్రంలో 30కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని కానీ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అదనంగా మరో 1500కోట్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగానే ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 5000వేల ఇందిరమ్మ ఇల్లు హామీ ఇచ్చారని.. ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 250కోట్లతో 5000వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ ఏడాది కాలంలో నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, %బాజ% ల ద్వారా లబ్ధిదారులకు 20కోట్ల ఆర్థిక సహాయం అందజేశామన్నారు. నియోజకవర్గంలో 10కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణం, 15కోట్లతో ఘనపూర్ నుండి తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు పీ.ఆర్ రోడ్డు నిర్మాణం ఇలా మొత్తం 745కోట్లు నియోజకవర్గ అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానని త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇంకా ఆర్ అండ్ బీ శాఖ నుండి 125కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ నుండి 120 కోట్లు, చిల్పూర్, వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయల నిర్మాణానికి మంజూరు రావాల్సి ఉందని, వేలేరు, రఘునాథపల్లి మండలలో జూనియర్ కళాశాలలు రావాల్సి ఉందని వీటికి కూడా త్వరలోనే మంజూరు తీసుకువచ్చే బాధ్యత నాదని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7నాటికి సంవత్సరం పూర్తి అవుతుందని, ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మూడు అద్భుత విజయాలు సాధించిందని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. అధికారం కోల్పోయమని బీఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీలు అసత్యాలు, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను సాక్ష్యాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అందులో మొదటిది వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే 66లక్షల 70వేల ఎకరాలలో వరి సాగు చేసి 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించినట్లు ఇది ఆల్ టైం రికార్డ్ అని వెల్లడించారు. కాళేశ్వరం నీళ్లు లేకుండానే ఇంత పెద్ద ఎత్తున వరి ధాన్యం పంట దిగుబడి సాధించామని ఇది కదా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం. రెండవది ఒక ఏడాదిలోనే 25లక్షల 35వేల 964మంది రైతులకు 20వేల 617కోట్ల పంట రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఇది నిజం కదా అని ప్రశ్నించారు. మూడవది ఒక సంవత్సరంలోనే 55వేల 143 ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం గత 11ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10ఏళ్లలో విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి, భూ కబ్జాలకు పాల్పడి వేల కోట్ల ఆస్తులు సంపాదించారాని ఆరోపించారు. ఒక్క కల్వకుంట్ల కుటుంబంలోనే కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు, సంతోష్ రావు లకు రాజకీయ పదవులు వచ్చాయని, రాజకీయంగా పదవులు వస్తే పరవాలేదు కానీ ఆ పదవులను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నారని అన్నారు. 2014కు ముందు మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులు ఎంత అనేది బయట్టే దమ్ముందా అని సవాల్ విసిరారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క పోలీస్ కేసు కూడా లేదని అన్నారు. కేటీఆర్ మాటిమాటికీ నేను జైలుకు వెళ్తా అంటున్నారని అవినీతికి పాల్పడక పోతే జైలుకు ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. మనందరం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలన ప్రజా పాలనను కాపాడుకోవాలని సూచించారు.

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.....

రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ సమగ్ర అభివృద్ధికి 5వేల కోట్లు మంజూరు చేశారన్నారు. ఎన్నో ఏళ్ల కల రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు ఎయిర్‌పోర్ట్, మెగా టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు అడుగులు పడ్డాయని గుర్తు చేశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్లే వరంగల్ అభివృద్ధి కుంటుపడిందని ఎంపీ డాక్టర్

కడియం కావ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు వరంగల్ అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన బాధ్యతగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అనేకసార్లు సిఎం రేవంత్ రెడ్డి కలిసి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన వరంగల్ నగరాన్ని పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం ఎనిమిది ప్రాంతాలకే పరిమితం చేశారని విమర్శించారు. జిల్లాలో అనేక ప్రాంతాలతో పాటు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని దేవుని గుట్టలను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం టూరిజం హబ్ గా చేసుకోబోతున్నామని తెలియజేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి మరియు నష్కల్ నుండి చింతలపల్లి వెళ్ళే రైల్వే బైపాస్ లైన్ కారణంగా అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రత్యన్మయ ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో విద్యా రంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. కనీసం వైస్ ఛాన్సలర్ నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఇటీవల ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం అవడం జరిగిందని త్వరలోనే కాకతీయ యూనివర్సిటీ ప్రక్షలన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నా పుట్టినిల్లు అని ఎంపీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించిన స్టేషనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచిని అనుసరిద్దాం – చెడుపై పోరాడుదాం

## సనాతనధర్మంపై సెమినార్‌లో పల్లా కొండలరావు

బోనకల్, డిసెంబర్ 8 ( వాయిస్ టుడే ): ఏది సనాతనమో తేల్చితే మంచిని అనుసరించడానికి, చెడుపై పోరాడడానికి ప్రజలకు అవకాశం ఉంటుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సనాతనధర్మం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సనాతనం ముసుగులో మనుధర్మాన్ని రాజ్యాంగంగా తీసుకురావాలనే కుట్రలు భారతీయ సమాజానికి అత్యంత ప్రమాదకరమైన అంశంగా ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజలకు తమ ఇష్టం వచ్చిన మతవిశ్వాసాలను పాటించే హక్కు మన రాజ్యాంగం కల్పించిందన్నారు. బౌద్ధం, జైనం, అజీవిక భావనలు భారతీయ భావనలే అన్నారు. బౌద్ధ మతం పాటించిన అశోకుడు ఇతర మతాలను సమానంగా గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. మహాభారతంలో ఏ ఇతర ధర్మాలను ఆటంకపరచకపోవడమే ధర్మం అని చెప్పారన్నారు. వేదాలలో దైవ ప్రస్తావన లేదన్నారు. ధర్మం రకరకాలుగా ఉంటుందనీ కాల మాన పరిస్థితుల్లో అది పురోగమనం వైపు మారుతుందన్నారు. ప్రకృతి మొత్తం పదార్థమయమనీ ప్రకృతి ధర్మాల ఆధారంగా మనిషి తన మేధస్సుతో అనేక వస్తువులు, సంపద సృష్టి జరుగుతుందన్నారు. సంపద సృష్టి సందర్భంగా మానవ సంబంధాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాల్సిన వ్యవస్థ కోసం కృషి చేయడమే అసలైన మానవీయ ధర్మమౌతుందన్నారు. ధర్మం అనేక రకాలుగా ఉంటుందనీ,కేవలం మత ధర్మాలనే ధర్మంగా ప్రచారం చేయడం అజ్ఞానం అవుతుందన్నారు. సనాతనం పేరుతో హిందూ మతంలో ముఖ్యంగా మనుధర్మం ప్రబోధించే కులవివక్షత, స్త్రీలపై ఆధిపత్యం, దురాచారాలు నేటికీ కొనసాగుతుండడం, కొంతమంది వాటిని కొనసాగించాలని చూడడం పట్ల ప్రజలు జాగరూకులై ఉండాలన్నారు. వీటిపై పోరాడిన వివేకానంద, రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి, గురజాడ, పూలే, పెరియార్ భారతీయులు కారా అని ప్రశ్నించారు. వీరిలో బ్రాహ్మణులు కూడా ఉన్నారన్నారు. వీటికి ప్రస్తుతం ఉన్న రాజ్యాంగం అనుమతించదు కాబట్టే రాజ్యాంగం మార్పుపై చర్చలు, రచ్చలు జరుగుతున్నాయన్నారు. మరోవైపు దేశంలో కార్పొరేట్ సంస్థలు ప్రకృతి వనరులను విధ్వంసం చేస్తుంటే పాలకులు వారికి కొమ్ము కాస్తూ, ప్రజలను మూఢత్వం వైపు చూసేలా చేస్తున్నారన్నారు. దీనివల్ల దోపిడీ కొనసాగుతుందని, సమాజంలో విద్వేషాలు పెరిగితే పాలకులకు, దోపిడీ దారులకే ప్రయోజనమన్నారు. ప్రజలు మతవిశ్వాసాలను కలిగి ఉండడం సహజమనీ, మతవిద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరమన్నారు. సనాతన ధర్మం లోని మంచిని ఆచరించే వారికి, అనుసరిద్దామనుకునేవారికి కూడా మతోన్మాదులతో అత్యంత ప్రమాదమన్నారు. ప్రజలు కాపాడుకోవాల్సిన దర్మాలు ప్రకృతి వనరులను, మంచి ప్రవర్తనా ధర్మాలను మాత్రమేనన్నారు. మార్పును, అభ్యుదయాన్ని, పురోగమనాన్ని, సామరస్యాన్ని ఆటంకపరచే అధర్మ, అరాచకాలను ప్రజలందరూ ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మధిర డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీను,మర్రి తిరుపతిరావు, తుళ్ళూరు రమేష్, బోయినపల్లి కొండ, కొండేటి అప్పారావు, రచ్చా శివ, మచ్చ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ రెడ్డి మరణం పట్ల దిగ్భ్రాంతి!

ఖమ్మం, డిసెంబర్ 8 (వాయిస్ టుడే): ఆమ్ఆద్మీపార్టీ యూత్ వింగ్ నాయకుడు,సోషల్ మీడియా కార్యకర్త అక్షయరెడ్డి ఆకస్మిక మరణం పట్ల ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు నేడు ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అక్షయరెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ నుండి తమ సొంత ఊరు బాన్సువాడ కు కారులో వెళుతుండగా ఓయాక్సిడెంట్ లో అక్షయరెడ్డి, ఆమెతల్లి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది.ఆయన అమ్మమ్మ, మామకు తీవ్రగాయాలు అయ్యాయి.అక్షయ రెడ్డి ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా లో చురుకైన కార్యకర్త,యువజన విభాగం లో పనిచేసే ఆయన సోషల్ మీడియా లో చాలా క్రియాశీలక పాత్ర నిర్వహించేవారు.ఆయన మరణం తెలంగాణా ఆమ్ఆద్మీపార్టీ కి చాలా లోటు!తన పుట్టిన రోజైన ఈరోజు అక్షయరెడ్డి,ఆయన తల్లి ఆకస్మిక మృతి పట్ల ఆమ్ఆద్మీపార్టీ దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేస్తున్నాము.ప్రమాదంలో గాయపడ్డ మిగతా అక్షయ రెడ్డి కుటుంబసభ్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నాము.

## కార్మిక సంక్షేమ పథకాలను అమలు చేయాలి

ఖమ్మం, డిసెంబర్ 8 ( వాయిస్ టుడే ): రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకుహామీ ఇచ్చిన కార్మిక సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి. టి యు సి ఐ డిమాండ్. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన సంక్షేమ పథకాలను హామీలను వెంటనే అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న జి రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడింగ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ )జిల్లా కార్యవర్గ సమావేశం ఏ వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను పెంచుటకు ఇచ్చిన 75జీవోలను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని, అదేవిధంగా గతంలో రావలసిన బకాయాలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణ బిల్లును తెలంగాణలో వ్యతిరేకిస్తూ శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్న భోజనంకార్మికులకు రావాల్సిన పాత బకాయాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా మోటార్ వర్కర్స్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు చే ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈఎస్ఐ హాస్పటల్ కోసం మంత్రులు ఎంపీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్ కు రావాల్సిన జీతాలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఢిల్లీ సరిహద్దుల్లో కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని తదిత డిమాండ్ల సాధన కోసం శాంతియుత ఆందోళన పై మోడీ ప్రభుత్వం చార్జీలు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, కే శ్రీనివాసు,ఆవుల అశోక్,జిల్లా నాయకులు సి వై పుల్లయ్య,ఎస్కే లాల్మియా, ఎ శరత్ పి రామదాసు, గోసు పుల్లయ్య, కె పుల్లరావు,పేరబోయిన వెంకన్న పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం, డిసెంబర్ 8 ( వాయిస్ టుడే ): ఏడాది కాలంలో విద్యారంగం బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయటానికి నిరసనగా డిసెంబర్ 10న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ తెలిపారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, కనీసం బాధిత విద్యార్థులను పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులకు నాసిరకమైన భోజనం వడ్డిస్తున్నా పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూడా విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వాస్తు గృహాల్లో చదివే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ ఆరు నెలలుగా బకాయిలను విడుదల చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు మనబడి ఎంపికైన పాఠశాల నిర్మాణాలు అసంపూర్ణంగా ఉన్న పేరు ఆదర్శ పాఠశాలలుగా మార్చారు కానీ నిర్మాణాలు పూర్తి చేయకుండా వదిలేశారన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి విద్యారంగ బలోపేతం కోసం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి కనీసం విద్యార్థి సంఘాలు కలిసేటువంటి అవకాశం కూడా ఇవ్వనటువంటి పరిస్థితి నెలకొందని అందుకే చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్ నాయకులు పృథ్వి, శ్రీను నరేందర్,ప్రసాద్,స్టాలిన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంని కలిసిన ఎడవెల్లి గ్రామస్తులు

ముదిగొండ మండలం డిసెంబర్ 8 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు వారి సతీమణి నందిని విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసి ఎడవల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి గుడి శంకుస్థాపనకు ముహూర్తం కొరకు కలవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడి పూజారులు ఎస్.లక్ష్మి నరసింహచార్యులు, మరియు మండల నాయకులు, మధిర బీ బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు, గ్రామ నాయకులు యరకాల శివ,పాదర్తి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలే అమరులకు సరైన నివాళి

**పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం**

**మోడీ పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యం**

**పోటు ప్రసాద్ సంస్మరణ సభలో అమర్జిత్ కౌర్**

ఖమ్మం డిసెంబర్ 9 : ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ బహుముఖ పోరాటాలకు నేతృత్వం వహించి అమరులైన వారికి ప్రజా పోరాటాల కొనసాగింపే సరైన నివాళి అని ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి అమర్జిత్ కౌర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి కార్మిక నాయకునిగా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. గత నెల 27న మరణించిన సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంస్కరణ సభ ఖమ్మంలోని పాత మమత మెడికల్ కళాశాలలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో అమర్జిత్ కౌర్ మాట్లాడుతూ పోటు ప్రసాద్ కుటుంబం మూడు తరాల నుంచి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ వచ్చారని మూడో తరం వారైనా పోటు ప్రసాద్ విద్యార్థి ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమంలోనూ ఎంతో నిబద్ధతతో పని చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ శ్రేణులను ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేసేవారని కౌర్ తెలిపారు. పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని ఈ దశలో ప్రజా పోరాటాల ఉధృతి అవసరమని ఈ సమయంలో ప్రసాద్ మరణం యావత్ ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. మోడీ పాలనలో ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసం పెరిగి వేతన జీవులు ఎగువ, దిగువ, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. దేశ సంపద ఒక శాతం మంది వద్ద పోగుపడుతుందని 90 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారన్నారు. దేశ జనాభాలో యువకుల శాతం పెరుగుతూ యువ భారత్ గా మారుతుందని అదే సమయంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అమర్జిత్ తెలిపారు. యువశక్తి నిర్వీర్యం అవుతుందని ప్రభుత్వ రంగంలోని నియామకాలు లేవని ప్రభుత్వ రంగాన్ని మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తూ అంబానీ, అదానీలకు కట్ట బెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో 25 శాతం మంది రోజు వారి కూలీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరుగుతుండడంతో దేశ వ్యాప్తంగా పలు పోరాటాలు మొదలవుతున్నాయన్నారు.

సాంకేతిక విద్యతో పాటు వివిధ కోర్సుల్లో పేజీలు సాధించి ఉపాధి కోసం డిగ్రీలు చేతపట్టుకుని తిరుగుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని సైతం మోడీ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని మూడు నూతన సాగు చట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందులు పెట్టారన్నారు. సుదీర్ఘ కాలం దేశ రాజధాని సరిహద్దుల్లో మిలిటెంట్ పోరాటం తర్వాత వెనక్కి తగ్గిన మళ్లీ దొడ్డిదారిన అమలు చేసేందుకు మోడీ పూనుకుంటున్నారని కౌర్ ఆరోపించారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సైతం కేంద్ర ప్రభుత్వం హరించివేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను పాలకులు మోసం చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కుల కోసం పోరాడుతున్న క్రమంలో ప్రసాద్ లాంటి పోరాట యోధుడు మరణించడం దురదృష్టకర పరిణామమన్నారు. విద్యారంగాన్ని కాషాయికరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని కౌర్ పిలుపునిచ్చారు. 44 సంవత్సరాల క్రితం ఖమ్మం వచ్చానని మళ్లీ ఇటువంటి విషాద సమయంలో రావడం అత్యంత బాధాకరంగా ఉందన్నారు.

### ప్రసాదు నివాళిగా శత వసంత ముగింపు సభ: కూనంనేని

తుదిశ్వాస వరకు నిబద్ధత, నిస్వార్థంతో కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేసిన పోటు ప్రసాద్కు నివాళిగా సిపిఐ శత వసంతాల జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోటు ప్రసాద్ సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన

కుటుంబం నుంచి వచ్చిన పోటు ప్రసాద్ పార్టీ భావజాల వ్యాప్తిలో ముందు వరుసలో నిలిచారన్నారు. ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీని 2 ఆదర్శంగా తీర్చిదిద్దడంలో పోటు ప్రసాద్ కృషి ఎనలేనిదన్నారు. త్యాగాన్ని సంపదగా మార్చుకున్న కుటుంబం వారిదని త్యాగాలకు, పోరాటాలకు ప్రతీకగా పోటు కుటుంబం మారిందని ఆ కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్న కమ్యూనిస్టులమని గర్వంగా చెప్పుకుంటారని కూనంనేని తెలిపారు. గంగినేని వెంకటేశ్వరరావు రచించిన ఎర్ర జెండాల పుస్తకంలోనూ, సుందరయ్య రచించిన ఆదర్శ కుటుంబాల పుస్తకంలోనూ పోటు ఎర్రమ్మ కుటుంబానికి సముచిత స్థానం ఇవ్వడం గర్వంగా ఉందని ఈ సందర్భగా సాంబశివరావు తెలిపారు. పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని కమ్యూనిస్టు భావజాలం సమస్యలు ఉన్నంత కాలం వ్యాప్తి చెందుతుంది తప్ప ఆగిపోదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ మావోయిస్టులను తుద ముట్టిస్తామని చెప్పడం అవివేకమేనని అది సాధ్యం కాదన్నారు. ప్రసాద్ మరణంతో ఓ విప్లవ గొంతుక మూగబోయిందని ప్రసాద్ స్ఫూర్తితో భవిష్యత్ కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియ ర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, గుమ్మడి నర్సయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, ఆంధ్రప్రదేశ్ సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, వనజ, కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పర్సా పద్మ, బాగం హేమంతరావు, బఏఎల్ నాయకులు పోట్ల మాధవరావు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె. రాంనారాయణ, ఎ. ఆదినారాయణ తదితరులు ప్రసంగించగా గిడ్డంగుల కార్పోరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్సి పోట్ల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎస్, సాబీర్ పాషా, మహ్మద్ మౌలానా, బి. అయోధ్య, ప్రసాద్ కుమారుడు రాజా సాత్విక్, సతీమణి పోటు నిర్మల, తల్లి సక్కుబాయి, సోదరి. పోటు కళావతి, పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎసికె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయి.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి వాస్ టుడే డిసెంబర్ 8 : కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారు లోని భవానిపేట్ స్టేజి వద్ద ఉగ్రవాయ గ్రామానికి చెందిన లింగం అనే వ్యక్తిని, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అటువైపు వెళుతున్న చైర్ పర్సన్ తన కారు ఆపి, అంబులెన్స్ కి సమాచారం వచ్చి దగ్గరుండి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి డాక్టర్లతో మాట్లాడారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 8: రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన తమ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 1986-87 బ్యాచ్ క్లాస్ మేట్ వోడపల్లి నర్సింగరావు ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో గత నెల 17న మృతి చెందాడు. అతనికి ఇద్దరు కూతుళ్లు కాగా ఒక కూతురు వివాహం జరిగింది. రెండో కూతురు డిగ్రీ సెకండియర్ చదువుతుంది. అతని కుటుంబానికి తమ వంతు సహాయం చేద్దామని క్లాస్ మేట్స్ తలా కొంత అమౌంట్ కలెక్ట్ చేశారు. 50 వేల రూపాయలు బ్యాంకు లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసిన బాండ్ ను ఆదివారం అతని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో అతని క్లాస్ మేట్స్ గడ్డం నర్సింలు, భూపతి రెడ్డి, పృథ్వీ రాజ్, ఆంజనేయులు, ఉప్పు మల్లయ్య, రాజేందర్, సంజీవరెడ్డి, బాల్ నర్సాగౌడ్, విశ్వనాథం, క్రిష్ణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వోడపల్లి నర్సింగరావు గారు చుక్కాపూర్ వాస్తవ్యులు ఇటవీల మరణించారు. అతనితో చుక్కాపూర్ లో హై స్కూల్ వరకు చదువుకున్న బాల్యమిత్రులు వారి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.

## లక్ష్మీదేవిపల్లి మండల వైస్ ప్రెసిడెంట్గా నరేష్

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం నియోజకవర్గం ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో లక్ష్మీదేవిపల్లి మండలం వైస్ ప్రెసిడెంట్ గా లావుడియ నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నాకు ఓటు వేసి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేకు వినతి

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 8: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అసెంబ్లీలో ప్రస్తావించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిని కోరారు. ఆదివారం వారు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికలకు ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ విషయమై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై గతంలో కూడా ఎమ్మెల్యేలు, మంత్రులను కలవడం జరిగిందని, అయినా సమస్య పరిష్కారం కాలేదని వివరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు శైలజ, లింగం, కాళిదాసు, దినేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా రథోత్సవం



భద్రాచలం, డిసెంబర్ 08 (వాయిస్ టు డే): భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయి మాల దారులచే రథోత్సవం కనుల పండుగ గా జరిగింది. శ్రీ సాయిబాబా మందిరము లో ఆదివారం వైభవంగా సాయినామ స్మరణతో సాగింది. బాబా ఆలయం నుండి ఊరేగింపు గా గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తి ని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. బాబా మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో సాయి నామ జపం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం సాయిబాబా మాల వేసుకునే భక్తుల ప్రత్యేక ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం తో పాటు మాల ధరించిన బాబా భక్తులకు నిత్య అన్నదాన అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు, సాయిబాబా మాలధారకులు రావి రామ్ మోహనరావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

ముక్తల్ డిసెంబర్08 వాయిస్ టుడే ప్రతినిధి: మొత్తం నియోజవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జోరుగా కొనసాగుతుందని అడా కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి తెలిపారు షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బుక్కరి నరసింహులు ఆధ్వర్యంలో శనివారం సుమారు వందమంది వరకు టిడిపి సభ్యత్వాన్ని తీసుకున్నారని అన్నారు గతంలో టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి రెండు లక్షల ప్రమాద బీమా ఉండగా అది ఐదు లక్షలకు పెంచమన్నారు ఇంతవరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలకు అందిస్తుందని తెలిపారు కార్యక్రమంలో నేతలు మొగులప్ప ఆంజనేయులు అక్షయ్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## మక్తల్ జాతరకు సీఎంకు ఆహ్వానం

### రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### మంత్రి కొండా సురేఖ, తిరుపతి రెడ్డి, సినీ హీరో సిద్దు జొన్నలగడ్డకు సైతం ఆహ్వానం

మక్తల్ డిసెంబర్ 08 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆహ్వానించారు. ఆదివారం సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని అర్చకులు, అధికారులతో కలిసి శాలువా కప్పి సత్కరించి, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందించి హాజరు కావాలని కోరారు. సీఎంతో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సైతం ఆమె నివాసంలో కలుసుకొని సత్కరించి ఆహ్వాన పత్రిక అందించారు. ఇటు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డిని సైతం కలిసి ఆహ్వాన పత్రిక అందించగా.. సినీ హీరో, డిజే టిల్లు ఫేమ్ సిద్దు జొన్నలగడ్డకు సైతం జాతర ఆహ్వాన పత్రిక అందించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని... 15వ తేదీన రథోత్సవం జరగనుందని, జాతర పురస్కరించుకొని సీఎం, మంత్రి , ఇతర నేతలకు ఆహ్వాన పత్రిక అందించి.. హాజరు కావాలని కోరామని తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, రవి కుమార్ యాదవ్, చంద్రకాంత్ గౌడ్ , అశోక్ గౌడ్ ,ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి, ఆనంద్ తీర్థాచారి, ఈవో శ్యాంసుందర్ ఆచారి, సత్యనారాయణ, శుభోదయ రాములు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి..

### కాకినాడ జిల్లా కలెక్టర్..

కాకినాడ, డిసెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఆర్వో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదివారం తెలిపారు.ఈనెల 5న తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం సంబంధించిన పోలింగ్ ప్రక్రియ జరిగిందన్నారు. ఈ పోలింగ్ ప్రక్రియలో 15,490 ఓట్లు నమోదు అయ్యాయాని ఆయన తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లను కాకినాడ జేఎన్టీయూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో భద్రపరిచామని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సోమవారం ఉదయం 8 గంటల నుంచే ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్ల ఉదయం 6.00 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. 14 టేబుల్స్ పై 9 రౌండ్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు దృష్టిలో పెట్టుకొని ఓట్ల లెక్కింపు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.తొలి దశలో ప్రాథమిక ఓట్లు లెక్కింపు పూర్తయిన అనంతరం డీటెయిల్డ్ కౌంటింగ్ నిర్వహిస్తామన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమిష్టి కృషి అవసరం

నెల్లూరు, డిసెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక స్టోన్ హౌస్ పేట, ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశం ఆదివారం వేడుకగా జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల సమస్యల్ని తెలియజేయగా, ఉపాధ్యాయులు వాటి పరిష్కారానికి చర్యలువివరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషి అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ బాబు,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సురేష్,వైస్ చైర్మన్ చంద్రకళ,మురిగిపూడి ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్సావంతంగా యుటిఎఫ్ మహాసభలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 8: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదవ మహాసభలు స్థానిక కొత్తగూడెం క్లబ్ నందు ఈరోజు జరుగుతున్నాయి. ఈ మహాసభలలో జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆ సభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి హాజరైనారు. ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభమైంది ర్యాలీ కొత్తగూడెం క్లబ్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ సర్కిల్ మీదుగా బస్టాండ్ రైల్వే స్టేషన్ పాత డిపో నుండి తిరిగి కొత్తగూడెం క్లబ్ కు చేరుకున్నది. ర్యాలీకి ర్యాలీకి ముందు వరుసలో జిల్లా ప్రధాన అధ్యక్ష కార్యదర్శులు బి కిషోర్ సింగ్ ఎన్ కృష్ణ రాష్ట్ర కార్యదర్శి రాజు జిల్లా కార్యదర్శులు మహిళా నాయకులు ఉన్నారు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదవ మహాసభల సందర్భంగా కొత్తగూడెం క్లబ్లో పతాకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి రాష్ట్ర కార్యదర్శి బి రాజు జిల్లా కార్యదర్శులు వివిధ మండలాల నుంచి వచ్చిన టి ఎస్ యుటిఎఫ్ నాయకులు మహిళా కార్యకర్తలు ఉన్నారు. పతాకావిష్కరణలో ఎస్ టి ఎఫ్ ఐ పతాకాన్ని . జి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి జనకిరాములు ఆవిష్కరించారు. టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు కే రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నినాదాలతో ఉద్యమ గీతాలతో ప్రాంగణం కళకళలాడింది.

టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదవ మహాసభల సందర్భంగా ప్రారంభ సభ జిల్లా అధ్యక్షులు బి కిషోర్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ ప్రారంభ సభలో ముఖ్యఅతిథిలుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి డీసీఎంఎస్ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు , సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య , ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ నూతన విద్య విధానం ఎన్ ఈ పి 2020 ని రద్దు చేయాలని నూతన విద్యా విధానం వలన కనీస సౌకర్యాలు లేనీ అంగన్వాడీ కేంద్రాలలో నర్సరీ మరియు రెండు తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది. దీనివలన ప్రభుత్వ పాఠశాలలో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని నష్టదాయకమైన ఎన్ ఇపి20 20 మార్పులైనా చేయాలి లేదా రద్దయిన చేయాలని కోరారు. తదుపరి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి డి.ఏ లను చెల్లించాలని, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలని, 317 జీవో వలన స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. తదుపరి డి సి ఎం ఎస్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు సంఘీభావ సందేశాలు అందించారు. ఈ ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్ వి వరలక్ష్మి జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి లు ఎం వెంకటేశ్వర్లు, ఎం పద్మారాణి డి తావూరియా డి శ్రీనివాస్ ,పి జయ రాజు, రమేష్, గంగాధర్ ,రాము హతిరం, కృష్ణారావు,జిల్లాలోని అన్ని మండలాల ప్రధాన బాధ్యులు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యధాతధంగా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ - మీకోసం

రాజమహేంద్రవరం, డిసెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) : జిల్లా, డివిజన్, మండల స్థాయి "పిజిఆర్ఎస్ - మీ కోసం" కార్యక్రమం సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలోతెలిపారు.రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు సోమవారం ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.మునిసిపల్, మండల స్థాయి లో సంబంధిత అధికారులకు ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయి అధికారులు మండల ప్రధాన కేంద్రంలో ప్రజల నుంచి ఒకే చోట అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరించాలన్నారు.

### ప్రత్యేక ఆధార్ కేంద్రం..

కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ద్వారా ఆధార్ అనుబంధంగా పేరు మార్పు, చిరునామా , ఫోన్ నెంబర్, కొత్త ఆధార్ నమోదు, నవీకరణ చెయ్యడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రెవెన్యు అనుబంధ సేవలు ఆదాయ, నివాస, కుల ధృవీకరణ, తదితర సేవలు అందించనున్నట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ కి , కలక్టరేట్ కి వివిధ అర్జీలు పరిష్కారం కోసం వొచ్చే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కులమతాలకు ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలి

ఏ ఎస్ జె కమిటీ ఆధ్వర్యంలో జమా మసీద్ లో గార్మి షరీఫ్ కార్యక్రమానికి హాజరై, ప్రార్థనలు చేసిన ఏ ఎస్ జె కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి వనమా. భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 8: గార్మి షరీఫ్ కార్యక్రమంలో ఏ ఎస్ ఏ కమిటీ చైర్మన్ ఎంఏ. రజాక్, ఏ ఎస్ జె కమిటీ అధ్యక్షులు కరీం, కమిటీ సభ్యులు అన్వర్ పాషా, సాదిక్ పాషా, యాకుబ్ ఖాద్రి, గౌస్ మై నుద్దిన్, హుస్సేన్ ఖాన్, కో ఆప్షన్ యాకుబు, షమీవుద్దీన్, రఫీ వుద్దీన్, అకత్తర్ పాషా, ఎంఏసవిర్, ఎంఏ. రెహమాన్, షఫీ, 22వ వార్డు యాకుబ్ ఏ ఎస్ జె కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాసిపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 8 2024 (వాయిస్ టుడే) : కాసిపేట మండల కొండాపూర్ యాప గ్రామ పంచాయతీలోని రైస్ మిల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రావుల అనిల్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు చల్లగొండ రాజ్ కుమార్, కాసిపేట మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్, బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ సొప్పరి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఇమ్ము, జిల్లా కార్యదర్శులు భుక్య సాయి పున్నం, భోగ శ్రావణ్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల కృష్ణ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ప్రేమ్ సాగర్ రావు బలపరిచిన అభ్యర్థులను కష్టపడి గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని అలాగే కష్టపడ్డవారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని వారికి ప్రేమ్ సాగర్ రావు, సురేఖ లు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ ఎన్నికలలో కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బాల్ మంచ్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ బాబు, మైనార్టీ మండల అధ్యక్షుడు శాకీర్, యాప గ్రామ అధ్యక్షుడు చారి, ధర్మరావుపేట గ్రామ అధ్యక్షుడు గోపే శ్రీను, కన్నక రాజు, చిలుకయ్య, పంబల తిరుపతి, శ్రీధర్, నరేష్, రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి కొండ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.. సుశీల దేవి వారిచే పద్మావతి శ్రీనివాస కల్యాణ ప్రదర్శన నిర్వహించారు.. భక్తులు భారీ సంఖ్యలో తిలకించారు..

# ఈనెల 14న శ్రీ నూకాలమ్మ వారి దేవస్థానంలో 70వ చండీహోమం

### దేవస్థానం చైర్మన్ రాజాన వెల్లడి

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఏలూరు జిల్ల జంగారెడ్డిగూడెం పట్టణానికి ఉత్తరాన వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మ వారి దేవస్థానంలో ఈనెల 14వ తేదీన 70వ చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రాజాన సత్యనారాయణ (పండు) తెలిపారు. ఆదివారం సందర్భంగా అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అమ్మవారి నిత్యపూజాకైంకర్యాలు మరియు సాయం సంధ్యా హారతి పూజలు అర్చక స్వాములు నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ 2019, మే నెల 19వ తేదీన అమ్మ వారి ఆలయ ప్రతిష్ఠ రోజు చండీ హోమం నిర్వహించమని, ఆనాటి నుంచి నేటి వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, ప్రతీ పౌర్ణమికి క్రమం తప్పకుండా ఆనవాయితీగా చండీ హోమం జరిపిస్తున్నమని అన్నారు. గత పౌర్ణమికి 69చండీహోమాలు పూర్తి చేసి, ఈ నెల 14వ తేదీన 70వ చండీ హోమం

నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం గీతా జయంతిని పురస్కరించుకొని, టీటీడీ అధ్వర్యంలో జిల్లా స్థాయి,"భగవద్గీత" ఆరవ అధ్యాయముపై నిర్వహిస్తున్న పోటీ పరీక్షలలో పాల్గొనుటకు వస్తున్న బుట్టాయగూడెం, విద్యారోహిణి విద్యార్థిని విద్యార్థుల అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా, విద్యారోహిణి విద్యా సంస్థ అధినేత రామకృష్ణ మాట్లాడుతూ, అమ్మ వారి అనుగ్రహంతో, మా విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలయంలో



భగవద్గీత శ్లోకాలు ఆలపించారు. కాగా ఈనెల 14వ తేదీన ఆలయంలో జరిగే 70వ చండీ హోమం లో భక్తులు పాల్గొని అమ్మ వారి అనుగ్రహం పొందాలని దేవస్థానం చైర్మన్ రాజానా సత్యనారాయణ (పండు) విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరణ

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ప్రజా పాలన సందర్భంగా ప్రగతి నివేదికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకమైన మీడియా సమావేశం నిర్వహించి ప్రజలకు నివేదికను అందజేశారు..సమావేశంలో ఆలేరు నియోజకవర్గం ఎనిమిది మండలాల నుండి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద ఎతున్న హాజరైయ్యారు.

ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించారు ఆ తర్వాత, ప్రజా పాలన ఏర్పడి, ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్యేగా ఎన్నికయై సంవత్సర కాలం పూర్తి అయినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా మిత్రుల సమక్షంలో కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడిన అనంతరం ఆలేరు నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ వారు అందజేసిన సలహాలు సూచనలు స్వీకరించారు.ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం, అంతర్గత మొరుగు కాలువల నిర్మాణం, చేపట్టి నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుండి ప్రత్యేక పైప్లైన్ నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలిపారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్డు మార్గాలను చేపడుతున్నట్లు వివరించారు. అనేక గ్రామాలలో గల వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంలో భాగంగా గోదావరి నది జనాలను తీసుకువచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటినుండి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరైనది కాదని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, పాత్రికేయ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

ఈ ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ సంక్షేమ వికాసం ఉందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 37 వేల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ద్వారా అందాయి.3.5 కోట్ల రూ.లకు పైగా లబ్ది పొందారన్నారు.ఉచిత బస్సు పథకం ద్వారా యాదగిరిగుట్ట డిపో నుండి 83 లక్షల మంది మహిళలు. ప్రయాణించి...36 కోట్ల రూ.లకు పైగా లబ్ది పొందారన్నారు.

గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటుతో ఆలేరు నియోజకవర్గంలో 54 వేల కుటుంబాలు సబ్సిడీ ద్వారా 12 కోట్ల రూ.లకు పైగా లబ్ది పొందారు.రైతు రుణమాఫీ ఆలేరు నియోజకవర్గంలో రుణమాఫీ ద్వారా 29.420 వేల మంది రైతులు 236 కోట్ల రూ. లబ్ది పొందారన్నారు.ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుతలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.యువ వికాసం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.చేయూత రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా అందిస్తున్నారాని.ఆలేరు నియోజకవర్గంలో 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, భూసేకరణ పూర్తి చేయడం జరిగిందనన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,130 మంది పేదల వైద్యానికి 7.50కోట్ల రూ. చెక్కులు అందించడం జరిగిందన్నారు.ముందుస్తు వైద్య చికిత్స కోసం 800 మంది లబ్దిదారులకు %ూాజ% లు అందించడం జరిగిందన్నారు.

ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, 20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన మోట కొండూరు మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు.ఆలేరు నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు 210 కోట్ల తో పైప్ లైన్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం 25 పైగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో డార్మిటరి హాల్ (సుమారు 800 నుండి 1000 మంది పడుకోనే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు.ఆటోలు పునఃరుద్దరణ (కొండ క్రింది నుండి కొండపైకి నడుపుటకు అనుమతి)ఆఖండ దీపారాధన మరియు కొబ్బరికాయులు కొట్టు ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శ్రీ స్వామి వారి విమాన గోపురంనకు బంగారు తాపడం పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. యాదగిరిగుట్ట మండలం వాసులకు వారానికి రెండుసార్లు గర్భ గుడి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో మీడియా మిత్రుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యాదగిరిగుట్టలో మెగా హెల్త్ క్యాంప్ ని నిర్వహిస్తామని తెలిపారు..

# స్వేచ్ఛాయుత వాతావరణం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే: సీతక్క

## అన్ని మతాల ఆస్తులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్ జిల్లా: అన్ని మతాలకు సమాన స్వేచ్ఛాయుత వాతావరణం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉంటుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. హనుమకొండ ఆదివారం హనుమకొండ సెయింట్ బాప్టిస్ట్ చర్చి లో జరిగిన మహిళా క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లతో కలిసి పాల్గొన్నారు. క్రొవ్వొత్తులతో ఏసుక్రీస్తును స్మరిస్తూ క్రైస్తవ సాంప్రదాయంలో ప్రార్థనలు చేసిన మంత్రి సీతక్క అనంతరం మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరీమణులకు, సోదరులకు, మత పెద్దలకు, వక్తలకు ముందుగా మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని మతాలను గౌరవిస్తూ రాజ్యగంలో పొందుపరిచిన భాద్యతలకు లోబడి ఎప్పుడు పనిచేస్తుందని అన్నారు. ఆక్రమణలకు గురిఅవుతున్న క్రిస్టయన్ భూములను, వక్ఫ్ బోర్డు ఆస్తులను, ఆలయాల మాన్యాలను

కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులపై ఉందని తెలిపారు. అనంతరం మహిళా సోదరీమణులతో కలసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా సంఘాల ప్రతినిధులు, మత ప్రబోధకులు, విశ్వాసులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, ఉపాధ్యక్షులు రజాక్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 8: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడపలో ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో హాజరైన వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అంచెలంచలుగా చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నుంచి 25 రోజులలోనే రెండు లక్షల లోపు అప్పు ఉన్న 22,22,067 మంది రైతులకు రూ. 18 వేల కోట్లు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రెండు సార్లు రుణమాఫీ చేసి 21 వేల కోట్లు రైతులకు చెల్లించిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల్లో సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చాం దానిని అమలు చేస్తున్నామని, వారం లోపల రైతులు అకౌంట్లో ఆ డబ్బులను వేసామన్నారు. ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరం కూడా ఎండకుండా పంటలకు నీరు అందించామని అన్నారు. పదివేల కోట్లు చెల్లించి సీతారామ ప్రాజెక్టు మిగతా నీటిపారుదల ప్రాజెక్టులను నిధుల దుబారా లేకుండా బాధ్యతతో సకాలంలో పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. గతంలో కంటే పంటల విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా రూ. 10440 కోట్లు చెల్లించామని, గతంలో గిట్టుబాటు ధర కల్పించడం లేదని ధర్నాలు చేసిన రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, కల్లాల మీద ప్రాణాలు వదిలిన రైతులను గత ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ, కనీసం పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వేదికపై సన్న వడ్లకు లక్షా 19వేలు పొందిన కట్టా సాంబశివరావు, 62 వేలు బోనస్ పొందిన ముగితే కరుణాకర్ మాట్లాడుతు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే తమకు బోనస్ వచ్చిందని తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారావు, మాజీ సర్పంచ్ లు కళావతి, జగదాంబ, పెనగడప నాగరాజు, పేపర్ల దుర్గారావు, మాలోత్ లక్ష్మణ్, కట్టా సంతోష్, కోరం కృష్ణ, నసీరుద్దీన్, మన్నే శ్రీనివాస్, ఆకిరెడ్డి వెంకన్న, కట్టా శ్రీను, మన్నెం వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కట్టా వెంకయ్య, గోరె బాబు, అల్లి వినయ్, అజ్గర్, జలిల్, లడ్డా , మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నేహాల్

వాయిస్ టుడే, హనుమకొండబీ హన్మకొండ 58 వ డివిజన్ చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అసెంబ్లీ కార్యదర్శిగా పనిచేసారు. ప్రస్తుతం టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మరియు వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నాకు సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సోషల్ మీడియా వారియర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బర్త్ డే వేడుకలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం-మెంబెర్స్,

**ఎస్ యాగ్నేష్ ను కేక్ కట్ చేసి ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్,**

తొర్రూర్ డిసెంబర్ 08 వాయిస్ టూడే: తొర్రూర్ డివిజన్ స్థానిక మున్సిపల్ కేంద్రం అమ్మాపురము రోడ్ తెలంగాణ స్టేట్ శ్రీరామ్ నవీన్-దీప ఏకైక కుమారుడు యాగ్నేష్ బర్త్ డే లో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్,డివిజన్ జిల్లా కమిటీ సభ్యులు కేక్ కట్ చేసి బాబును ఆశీర్వదించడం జరిగింది,కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్ గౌడ్,,అధ్యక్షుడు పల్లెర్ల రమేష్.మహబూబాబాద్ జిల్లా సోషల్ సర్వీస్ గార వీరస్వామి.డివిజన్ కమిటీ సభ్యులు-రాజశేఖర్,పిల్లలు,తల్లిదండ్రులు,కుటుంబ-సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు,

## పలు మృతుల కుటుంబాల ను పరామర్శించిన ఎంఎల్ఎ-యశస్విని-ఝాన్సీరెడ్డి

తొర్రూర్ డిసెంబర్ 08 వాయిస్ టూడే: తొర్రూర్ మండలం గుర్తూర్ గ్రామాని కి చెందిన మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్ తల్లి ఇటీవల మరణించ గా,ఈ రోజు వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి,చిత్ర పటాని కి నివాళులర్పించిన పాలకుర్తి ఎంఎల్ఎ యశస్విని-ఝాన్సీ రెడ్డి,అనంతరం అదే గ్రామాని కి సంబందించిన గ్రామ పార్టీ అధ్యక్షులు రంగయ్య కోడలు ఇటీవల కాలం లో మరణించ గా ఈ రోజు వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి,ప్రగాఢ సాను భూతి తెలియ జేసిన పాలకుర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు యశస్విని- ఝాన్సీరెడ్డి జికె తండా గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ తండ్రి చంద్రు ఇటీవల మరణించ గా ఈ రోజు వారి ఇంటి కి వెళ్లి కుటుంబ సభ్యుల ను పరామర్శించిన స్థానిక శాసన సభ్యురాలు-యశస్విని-ఝాన్సీరెడ్డి,ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ ఘనంగా జన్మ దిన వేడుక

తొర్రూర్ డిసెంబర్ 08 వాయిస్ టూడే: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూర్ అధ్యక్షులు ఇట్టె సోమరెడ్డి జన్మ దినం సందర్భం గా సన్మాన కార్యక్రమం జరిగింది.ఇట్టి సమావేశం నకు మన్నూరు కోటయ్య అధ్యక్షత వహించారు,పలువురు ఇ సోమారెడ్డి సంఘము నకు చేయు చున్న కృషి ని కొని యాడారు 30 మంది పెన్షనర్స్ పాల్గొన్నారు. అనంతరం మోచే కమ్యూనిటీ,పండ్ల దుకాణం వారి కి దుప్పట్లు పంపిణీ చేసారు. ఎండి.యాకుబ్, సత్యరెడ్డి, మాసిరెడ్డి, రమేష్-బాబు,